జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

శనివారం | 19 | జూలై | 2025 | పేజీలు: 11


## ట్రంక్ లైన్ పనులు వేగవంతం చేయండి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

2



### సమాచార భవన్ (ఎఫ్‌డీసీ) కార్యాలయంలో

# ఘనంగా బోనాల ఉత్సవాలు



హైదరాబాద్, జూలై18(ప్రజాజ్యోతి) : సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్, మాసబ్ ట్యాంక్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ (ఎఫ్‌డీసీ కాంప్లెక్స్) కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ శ్రీమతి సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు ..మిగతా 2లో



## కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న మాట ఏమైంది?

ఒక్కరినైనా కోటీశ్వరురాలిని చేశారా

ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ కచ్చితంగా చెల్లించాలి

వడ్డీ లేని రుణాలు అందరికీ అందించాలి

కందుకూరులో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జులై 18,(ప్రజా జ్యోతి):** కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న మాట ఏమైందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని వడ్డీ లేని రుణాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కరినైనా కోటీశ్వరురాలిని చేశారా అని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే లేదా మహిళలను కోటీశ్వరులు చేస్తా అని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి ..మిగతా 2లో



## అడ్డగుట్టను అన్నివిధాలా అభివృద్ధి చేసిన ఘనత మాదే..

ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**తిరుమలగిరి జులై 18 (ప్రజాజ్యోతి):** అడ్డగుట్టలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచి ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టామని సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. 3.60కోట్లతో నిర్మిస్తున్న అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించారు. అడ్డగుట్ట డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు2.25 కోట్ల నిధులను గతంలోనే మంజూరు చేశామని,అదనంగా ..మిగతా 2లో

## ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

లారీని వెనుక నుండి ఢీకొన్న బేలెనో కారు, అక్కడికక్కడే నలుగురు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

మత్స్య పారిశ్రామిక సహకార ఉపాధ్యక్షులు కావలి బాలరాజ్



**మొయినాబాద్ జూలై 18( ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం బోంగ్లూర్ ఔటర్ రింగ్ రోడ్డు పై రోడ్డు ప్రమాదం, లారీని వెనుక నుండి ఢీకొన్న బేలెనో కారు, అక్కడికక్కడే నలుగురు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు, పెద్ద అంబర్ పెట్ నుండి బోంగ్లూర్ వైపు వెళ్తుండగా అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వీరంత యాదగిరి గుట్ట కు వెళ్లి తిరిగివస్తుండగా నిద్రమత్తులో వేగంగా గుర్తు తెలియని లారీని వెనకనుండి కారు ఢీకొన్నట్లు తెలుస్తుంది, తెల్లవారుజామున 3 గంటల సమయంలో ప్రమాదం, కారులోనే ఇరుక్కుపోయిన ..మిగతా 2లో

## సమాచార భవన్ (ఎఫ్‌డీసీ) కార్యాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**మొదటి పేజీ తరువాయి...**

అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, సీఐఈ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, ఆర్ఐఈ జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, డీవై.ఐఈ నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, టీఎన్‌జీవోస్ నాయకులు అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బస్తీ పర్యటన...

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్...



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 18 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే క్షేత్రస్థాయిలో బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. 8వ వార్డులోని అయోధ్య నగర్ బస్తీలో ఎమ్మెల్యే శుక్రవారం విస్తృతంగా స్థానిక బస్తీ వాసులు నాయకులతో కలిసి పర్యటించారు. బస్తీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచుకోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,అంతర్గత రహదారులు,ఎలక్ట్రిసిటీ,స్వంత ఇండ్లు లేకపోవడం తదితర సమస్యలు ఆయనకు తెలిపారు. సమస్యలు కూలంకుషంగా విన్న ఎమ్మెల్యే బస్తీలోని ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించారు. బస్తీలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని బస్తీ వాసులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇప్పించగలానిఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే బస్తీ వాసులతో కలిసి ప్రభుత్వ భూమిని పరిశీలించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిద్రావస్థలో ఉండి ఈ బస్తీని పట్టించుకోలేదని,ఇక్కడ ప్రభుత్వ భూమి ఉన్నా కూడా పేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వలేకపోయిందని,ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి,ఉన్నతాధికారులతో మాట్లాడి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. బస్తీ పర్యటనలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జయ ప్రకాష్,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సిఎం రామన్,ప్రేమ్ కుమార్,రాజు,నరేష్,సుభాష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అక్రం తదితరులు పాల్గొన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డు పై ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి...**

ఇద్దరి మృత దేహాలు. మృతులు మొయినబాద్ గ్రీన్ వాలీ రిసార్ట్ లో పనిచేసే డ్రైవింగ్ చేసే మలోత్ చందు లాల్(డ్29) స్వస్థలం మాసంపల్లి తండా పాకాల కొత్తగూడా వరంగల్లు జిల్లా, గగులోత్ జనార్దన్(50) దస్రుతండా స్వస్థలం వరంగల్, కావలి బాల్ రాజు(40)యెన్కెపల్లి మొయినబాద్, గాయపడినవారు: తీవ్రంగా గాయపడ్డ ఒకరు బీఎన్ రెడ్డి నగర్ లోని నీలాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# అడ్డగుట్టను అన్నివిధాలా అభివృద్ధి చేసిన ఘనత మాదే..

**మొదటి పేజీ తరువాయి...**

1.45కోట్ల నిధులు కేటాయించి,అన్ని సదుపాయాలతో ఫంక్షన్ హాల్ ను నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత 50సంవత్సరాలుగా కేవలం కాగితాలకే పరిమితమై,నాయకుల వాగ్దానాలకే పరిమితంగా నిలిచిన తుకారాం గేటు ఆర్ యు బి నిర్మాణం పనులు ఎట్టకేలకు తమ హయంలో 74కోట్ల ఖర్చుతో నిర్మించామని,అదేవిధంగా బోయబస్తీతో పాటు వివిధ ప్రాంతాల్లో ఫంక్షన్ హాల్ ల నిర్మాణం,శాంతినగర్ నాలా విస్తరణ,శాంతి నగర్ మోడల్ మార్కెట్ నిర్మాణం,నార్త్ లాలాగూడ కబరస్తాన్ అభివృద్ధి,శేశాపహాడ్ ఈద్గా అభివృద్ధి,శాంతి నగర్ రిజర్వాయర్,మారేడ్ పల్లి రిజర్వాయర్ నిర్మాణం తమ హయంలో జరిగాయని తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత తమ ప్రభుత్వ హయంలో అడ్డగుట్టకు కొత్త రూపాన్ని కల్పించామని,డ్రైనేజి,మంచినీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. లోహియా నగర్ లో బండరాళ్లు గుడిసెలపై పడకుండా 32లక్షలతో రేటైనింగ్ వాల్స్ నిర్మించామని,అడ్డగుట్టలో 506గ్రూప్ లకు రుణాలను మంజూరు చేయించామని,రికార్డు సంఖ్యలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో పవర్ బోరింగ్ లు ఏర్పాటు చేశామని



తెలిపారు. అడ్డగుట్టలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి13.05 కోట్ల నిధులను మంజూరు చేయించామని,నిర్మాణం పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక నిధుల నుంచి 30లక్షలతో అడ్డగుట్టలో 2ప్రభుత్వ స్కూల్స్ ను అభివృద్ధి చేశామని,2లక్షల విరాళం అందించి వ్యక్తిగత నిధులతో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్స్,ప్రింటర్స్ సమకుర్చామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తుకారం గేటు పోలీసు స్టేషన్ పరిధిలో 25లక్షలు మంజూరు చేసి సిసి కెమెరాలు ఏర్పాటు,వివిధ పార్కులను అభివృద్ధి చేశామని సమోసా గార్డెన్,కొండారెడ్డి నగర్,తుకారం గేటు పార్కులు ప్రజలకు ఉపకరిస్తున్నాయని తెలిపారు. మొండి బండ నగర్ పార్కు అభివృద్దికి నిధులు మంజూరు చేసినప్పటికీ అభివృద్ధి పనులను రైల్వే అధికారులు అడ్డుకున్నారని,ఈ విషయమై అధికారులతో సంప్రదిస్తున్నామని తెలిపారు. తమ సమస్యలకు ప్రజలు తమను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి మాట్లాడుతు అడ్డగుట్ట సర్వతోముఖభివృద్ది కి కృషి చేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులు పద్మలత,ఆశిష్ తివారి,బిఆర్ఎస్ యువనేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్,అధికారులు పాల్గొన్నారు. అదేవిదంగా అడ్డగుట్ట బిఆర్ఎస్ నాయకుడు లింగాని శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

### కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న

# మాట ఏమైంది?





**మొదటి పేజీ తరువాయి...**

ఎందుకు చేయలేదని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు."రంగారెడ్డి జిల్లాలో వడ్డీ లేని రుణాల పేరుతో 16 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం, మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు, మహేశ్వరం మండలాలకు చెరో కోటి రూపాయల వడ్డీ రహిత రుణాలను విడుదల చేసినట్లు చెప్పారు." సంఘాలకు రెండు కోట్ల చెక్కులను మహేశ్వరం కందుకూరు సంఘాలకు చెక్కులను అందజేశారు. కానీ గత ఐదేళ్లుగా వడ్డీ వసూలు చేసి, కేవలం రెండు సంవత్సరాల వడ్డీ లేని రుణాలను ప్రజలకు అందించడం భావ్యం కాదని మిగతా మూడు సంవత్సరాల వడ్డీ లేని రుణాలు కూడా తక్షణమే అందించాలని అని డిమాండ్ చేశారు. తదుపరి, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి "కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న మాట ఏమైంది? ఒక్కరినైనా కోటీశ్వరురాలిని చేశారా? అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారు" అంటూ తీవ్రంగా విమర్శలు చేశారు. మహేశ్వరం కందుకూరు ఇతర ప్రాంతా రైతులకు రైతుబంధు వేయలేదని ప్రభుత్వాన్ని ముకుమ్మడిగా ప్రశ్నించినందుకు తిరిగి రైతుబంధు కొంత వేశారని ఆమె అన్నారు. ప్రజలను మభ్యపెట్టి

ఏదో చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారు తప్ప ప్రజలకు అభివృద్ధి చేసింది ఏమీ లేదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మహిళా సంఘాల అధికారులు పలువురు నాయకులు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీగా పాల్గొన్నారు.

## ట్రంక్ లైన్ పనులు వేగవంతం చేయండి

### ఎమ్మెల్యే.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ట్రంక్ లైన్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వనస్థలిపురం మరియు హస్తినపురం డివిజన్ల నందు పలు కాలనీలు ముంపునకు గురయ్యేవి అని తెలిపారు. ప్రస్తుత ట్రంక్ లైన్ నిర్మాణం వల్ల ఎన్నో సంవత్సరాల సమస్య పరిష్కారం అవుతుంది అని తెలిపారు. గతంలో ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం దాదాపు 2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అట్టి నిధులు సరిపోకపోవడంతో మళ్ళీ అదనపు నిధుల కోసం జీ.హెచ్.ఎం.సీ.కమిషనర్ మరియు పలువురు అధికారులచే పలుసార్లు చర్చలు జరిపి మళ్ళీ మరికొన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయితే మీద ఉన్న క్రిస్టియన్ కాలనీ,రాజీరెడ్డి కాలనీ,హస్తినపురం ఈస్ట్,న్యూ వెంకటరమణ కాలనీ,శ్రీ వెంకటరమణ కాలనీ,అనురాధ కాలనీ,ఓంకార్ నగర్ మరియు పలు చుట్టుపక్కల కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలో పలు ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని సుధీర్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువజన అధ్యక్షులు రవిముదిరాజ్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధుసాగర్ పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**నార్సింగిలో ఘనంగా బోనాల ఫలహారం ఊరేగింపు ఉత్సవాలు**

**అమ్మవారి ఫలహారం ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**







రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి) తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రభుత్వం పెద్దపీట చేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.గురువారం రాత్రి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగిలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి తొట్టెల, పలహారం బండి ఊరేగింపు ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అమ్మవారి తొట్టెల ఊరేగింపు ఉత్సవాలలో పాల్గొన్నారు. పోతురాజుల విన్యాసాలతో, తీన్మార్ డాన్స్ లతో అంగరంగ వైభవంగా తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. బోనాల పండుగ అంటేనే తెలంగాణ బ్రతకాన్నారు ఈ బోనాల పండుగకు ప్రభుత్వం తరపున దేవాలయాల సుందరీకరణకు నిధులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసి ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఉదయాన్నే మహిళలు బోనాలను తయారుచేసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి వర్షాలు మంచిగా పడి, పంటలు సమృద్ధిగా పండి, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రజలు జీవించేలా అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, నార్సింగి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి,పోలీసులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇన్ బిల్ట్ సబ్ వూఫర్లతో థామ్సన్ టీవీ ఆవిష్కరణ

**జూలై 18న ఫ్లిప్ కార్ట్ లో విడుదల**




సోమాజిగూడ,జూలై18(ప్రజాజ్యోతి): భారతదేశంలో స్మార్ట్ లివింగ్ కు మరింతగా తోడ్పాటును అందిస్తూ ఫ్రాన్స్ యొక్క ఐకానిక్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం థామ్సన్, ఇప్పుడు గతంలో కంటే పెద్దదిగా, ప్రకాశవంతంగా 65" మరియు 75" లలో తమ అద్భుతమైన కొత్త మినీ ఎల్ఈడి టీవీ సిరీస్‌ను విడుదల చేసిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీమియం మెటాలిక్ బాడీ డిజైన్‌లో, కొత్త మినీ ఎల్ఈడి టీవీలు ఈ నెల 17నుండి ఫ్లిప్ కార్ట్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి రూ. 61,999 రూ. 95,999 ధరలతో అందుబాటులో ఉన్నాయన్నారు. కొత్త మినీ ఎల్ఈడి శ్రేణి డాల్బీ విజన్, హెచ్ డి ఆర్ 10, హెచ్ ఎల్ జి , రిఫ్రెష్ రేట్ 122 హెర్ట్జ్ , 108 వాట్ల అవుట్‌పుట్‌తో డాల్బీ అట్మాస్ ఆధారిత ఆడియో, 6 స్పీకర్లతో పాటు తాజా 5.0 గూగుల్ టీవీ అనుభవం వంటి ప్రపంచవ్యాప్త డిస్ప్లే టెక్నాలజీని సగర్వంగా భారతదేశంలో తయారు చేసింది" అని అన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి

**మాజీ ఎంపీటీసీ వనం మాధవి లక్ష్మీ కాంత్ రెడ్డి**

**ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం అందజేత**



చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ దైవచింతనను కలిగి ఉండాలని ఎన్కేపల్లి మాజీ ఎంపీటీసీ వనం మాధవి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారంగా శు క్రవారం రూ.2 లక్షలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ వనం మాధవి లక్ష్మీకాంత్ రెడ్డి మాటా డుతూ.. ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంద న్నారు. ప్రతి ఒక్కరూ ఆలయాల నిర్మాణం, అభివృద్ధిలో భాగస్వాములవ్వాలన్నారు. ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భాగ్యసామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నరహరిరెడ్డి, మాణిక్యరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్, స్థానిక నేతలు ఎ.రవీందర్ రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, డి.రాజు, బి.నరేందర్ రెడ్డి, ఎస్.శంకర్, ఎ.గోవర్ధన్ రెడ్డి, ముకుందరెడ్డి, డి.మధుసూదన్ రెడ్డి, ఆనందం చారి, ఎ.అనంత్‌రెడ్డి, ఎ.బాల్ రెడ్డి, బి.మల్ రెడ్డి, ఎ.వెంకట్ రెడ్డి, ఎ.మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి మైనారిటీ మహిళ లబ్దిదారులకు కుట్టుమిషిన్ల పంపిణి



కుత్బుల్లాపూర్ జూలై 18(ప్రజా జ్యోతి) నిజాంపేట్ టీఎంరీస్ జూనియర్ బాయ్స్ కళాశాల, హైదర్ నగర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాపకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి ద్వారా మైనారిటీ మహిళ అర్హకులకు లిఇంచార్జి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో (200) కుట్టుమిషిన్ల పంపిణి చేసిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యం



బాలానగర్, జూలై 18 (ప్రజా జ్యోతి) : 46 ఏళ్ల గుర్తు తెలియని మృతదేహం నర్సాపూర్ క్రాస్ రోడ్ వద్ద లభ్యమైనట్లు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలనగర్ పోలీసుల వివరాల ప్రకారం జీడిమెట్ల వెళ్లే బస్ స్టాప్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఆయన తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 46 ఏళ్ల ఉంటుందని, ఐదు అడుగుల ఎత్తు, ఒంటి పై గ్రీన్ కలర్ టీషర్ట్, నీలి రంగు ప్యాంటు ధరించినట్లు అయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు 8712663384 కి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో అమ్మవార్లకు పట్టు వస్త్రాలు.



తిరుమలగిరి జూలై 18 (ప్రజా జ్యోతి) ఆషాడమాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని న్యూ బోయినపల్లిలోని వివిధ అమ్మవారి ఆలయాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి వివిధ రూపాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు కుంకుమర్చనా,ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం బోయిన పల్లిలోని శ్రీదేవి నల్లపోచమ్మ,ముత్యాలమ్మ,ఏడు గుళ్ళు దుర్గమ్మ, కడకుపుర సిద్దిధాత్రి ఆలయల్లో ఆదివారం బోనాల జాతర జరగనుండడంతో ఆయన పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి, లావణ్య,జంపన ఉమాదేవి పాల్గొన్నారు.

## వరద బాధితులకు భోజన వసతుల ఏర్పాటు



**తిరుమలగిరి జూలై 18 (ప్రజాజ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లోని హస్మత్ పేటలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు హరిజన బస్తీ,వడ్డెర బస్తీలలోని దాదాపు 60ఇళ్లలోకి వరద నీరు చేరి ఇండ్లు పూర్తిగా నీట మునిగాయి.దీంతో బస్తీ వాసుల ఇళ్లలో ఉన్న వంట సామాను తడిసి చాలా ఇబ్బందులు పడ్డారు.వర్షంలో ఇబ్బందుల పడుతున్న సుమారు 200మంది బస్తీ వాసులకు119డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి భోజనాలు ఏర్పాటు చేసారు.వర్షాకాలంలో వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారికి అండగా ఉంటామని ఆయన హామి ఇచ్చారు.వర్షాకాలంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో వరద బాధితులను ఆదుకుంటామని ఆయన తెలిపారు.ఆయన వెంట డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్,నాయకులు రమేష్,సాయి,అరుణ్,హర్జీత్ సింగ్ చిన్న తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 18 (ప్రజా జ్యోతి)** బాల్యంలోనే బాధ్యతలపై అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్తులో అవి బలపడతాయని,ఒక ఇంటిని నడపాలన్నా ఒక దేశాన్ని నడపాలన్నా సమర్థవంతమైన బాధ్యతల నిర్వహణ నైపుణ్యం ఎంతైనా  అవసరమని తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు.హయత్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల కల్సా బ్రాంచ్(సీబీఎస్ఈ) లో శుక్రవారం నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ సెర్మని కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దడంతోపాటు సామూహిక జీవన విధానం కోసం సాంఘిక అవగాహన, నిర్వహణ సామర్థ్యాన్ని కూడా విద్యార్థులలో నింపేందుకు పని చేస్తుందన్నారు.హయత్ నగర్ విద్యార్థులకు ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించి, గెలుపొందిన  వారికి బ్యాడ్జి బహు మతిగా అందజేశారు.స్కూల్ హెడ్ బాయ్,స్కూల్ హెడ్ గర్ల్ తో పాటు క్రీడా,సాంస్కృతిక ప్రతినిధులుగా గెలిచిన వారికి, వారి వారి బాధ్యతలను తెలియజేస్తూ వాటిని సక్రమంగా అమలయ్యే విధంగా చేయాలని ఉద్బోధించారు.చిన్నప్పుడే నాయకత్వ లక్షణాల పట్ల శిక్షణ ఇవ్వడం ద్వారా,రేపటి భవిష్యత్తుకు గొప్ప నాయకత్వం లభించటం ద్వారా ప్రజాస్వామ్యం మనగడ చెందుతుందని గుర్తు చేశారు. విశాలమైన దేశములో విస్తృతమైన ప్రజాస్వామ్యానికి ఇలాంటి ఎన్నికలు అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపల్ శ్రీమతి జె. కిరణ్మయి,ఆర్ ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవి, జితేందర్, వైస్ ప్రిన్సిపల్ సంతోష్, ఏవో శేఖర్, డీన్ ఉమాకాంత్ ఇన్చార్జి రాజశేఖర్,జోనల్ పీఈటి అయోధ్య,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో మున్సిపల్ కమిషనర్ వివక్షత చూపడం సరికాదు

### బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం దూళిపాల

### మణికొండ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్,జూలై 18 (ప్రజా జ్యోతి)** అభివృద్ధిలో మున్సిపల్ కమిషనర్ వివక్షత చూపడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం మణికొండ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మనికొండ



మున్సిపల్ కమిషనర్ చూపుతున్న పక్షపాత వైఖరి మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఆందోళన ధర్నా నిర్వహించి, మణికొండ మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుప్పాలగూడలో అంబేద్కర్ భవన్ నిర్మించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు. స్మశాన వాటిక రహదారిని ఐపీఎల్ సంస్థ ఆక్రమించుకొని తమ రెడీమిక్స్ ప్లాంటును నిర్వహిస్తున్నారు అయినా మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోగా నిమ్మకు నీరు వచ్చినట్లు వ్యవహరిస్తున్నార న్నారు. గడచిన ఆరు నెలల నుంచి స్పెషల్ ఆఫీసర్ రా వ్యవస్థ నడుస్తున్నప్పటికీ స్పెషల్ ఆఫీసర్లు  అందుబాటులో లేకపోవడం, మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కాలనీలో వీధి కుక్కలు స్వర విహారం చేస్తూ ఎంతోమంది ని గాయపరిచాయన్నారు. అధ్వాన ంగా తయారైన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పై కూడా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేకపోతే టిఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహి స్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**తిరుమలగిరి జులై 18 (ప్రజా జ్యోతి)** ప్రజలు పండుగలను సంతోషకర వాతావరణంలో గొప్పగా జరుపుకుంటు,సుఖ సంతోషాలతో విరాజిల్లాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు.శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావు నగర్ లోని హమాలీబస్తీలో ఎమ్మెల్యే తన స్వంత నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీనల్లపోచమ్మ ఉప్పలమ్మ దేవాలయ ముఖద్వారాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్బంగా బస్తీ వాసులు ఆయనకు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే బస్తీలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆలయం లోపల పర్యటించి పరిశీలించారు బస్తీలోని బొడ్రాయి కి పూజలు నిర్వహించారు.బస్తీలోని ప్రజల కోరిక మేరకు బొడ్రాయి ప్రతిష్టించామని,ఆర్చ్ నిర్మించామని,రోడ్లు,డ్రైనేజీ సమస్యలను కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించామని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఒక్కటే మిగిలి ఉందని,అవి కూడా పూర్తయితే సంపూర్ణ అభివృద్ధి జరిగినట్లేనని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా బస్తీలో పర్యటించి ఇక్కడి ప్రజల ధీనస్థితి గమనించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.బస్తీ వాసుల్లో ఏకాభిప్రాయం కొరవడిన కారణంగా ఇండ్ల నిర్మాణం జరగలేదని,సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బండ మైసమ్మ నగర్,సిసి నగర్,పొట్టి శ్రీరాములు నగర్,జీర్ 3కాంపౌండ్,అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రజలు సంతోషంగా ఉండాలనే తాను ఎల్లప్పుడు కోరుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో  కార్పొరేటర్ కుర్మ హేమలత,పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్,బస్తీ ప్రతినిధులు సుభాష్,యాదగిరి,కుషాల్,శ్యాం, అంబులెన్స సురేష్,కౌసల్య,దుర్గ,డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు,నాయకులు మహేష్,మహేందర్ గౌడ్,కుమార్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,ప్రేం కుమార్,లక్ష్మీపతి,ముక్కా శ్రీనివాస్,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 18 (ప్రజా జ్యోతి)** పూర్వకాలంలో చెట్లను దైవ స్వరూపంగా భావించి పూజించేవారని, వాటికి ఎలాంటి హాని తలపెట్టకుండా సంరక్షించే వారిని అందుకే వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలు అన్నారని, తప్పనిసరి పరిస్థితుల్లో ఒక చెట్టును నరికి వేయవలసి వస్తే అందుకు బదులుగా పది మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మహేశ్వరం మండల విద్యాధికారి కస్నా నాయక్, మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాఘవేంద్రరావు అన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా శుక్రవారం మహేశ్వరం శ్రీ చైతన్య పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నినాదంతో చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ శ్రీ చైతన్య పాఠశాల నుండి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినదించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను గుర్తించేందుకు ఎన్నో అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రస్తుతం నిర్వహిస్తున్నారని, పర్యావరణ పరిరక్షణ అనేది ఒక దేశానికి ఒక ప్రాంతానికి సంబంధించినది కాదని ఇది ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్య అన్నారు. చెట్లు గాలిలోని కార్బన్డయాక్సైడ్ ను గ్రహించి గాలిని శుభ్రపరుస్తాయని చెట్లు ఉష్ణోగ్రత నియంత్రణకు తోడ్పడతాయని ఇలాంటి బాధ్యతను నిర్వర్తిస్తున్న చెట్లను నరికి వేయడం మానవ వినాశాన్ని కోరి తెచ్చుకోవడమే అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటుగా కొన్ని గొప్ప లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి విద్యార్థి నాటిన మొక్కలను నీరు పోస్తూ వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్ గౌడ్, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సోమేశ్వరి, బ్రాంచ్ ఏవో ప్రమోద్,డీన్ రమేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# వైశాలి అగర్వాల్'లో రాఖీ శ్రావణ మాసం కలెక్షన్ ప్రదర్శన

**ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి**
**పలువురు సెలబ్రిటీల హాజరు**
**ఫ్యాషన్ ప్రియులకు ఇక పండగే**



శేరిలింగంపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి): సంప్రదాయం, ఆధునికతకు అద్దం పడుతూ వైశాలి అగర్వాల్ సరికొత్త కలెక్షన్ కు శ్రీకారం చుట్టింది. రాబోయే రాఖీ పండుగ, శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్‌లో ఉన్న వైశాలి అగర్వాల్ లో ఏర్పాటు చేసిన రాఖీ శ్రావణ మాసం కలెక్షన్ ను ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాస్ట్యూమ్ డిజైనర్ %ం% ఫ్యాషన్ మార్కెటియర్ భక్తి రెడ్డి, వైశాలి అగర్వాల్, కాశీ వ్యవస్థాపకురాలు వైశాలి అగర్వాల్ పాల్గొన్నారు. ఈ పండుగ సీజన్ సందర్భంగా వైశాలి అగర్వాల్, కాశీ బై వైశాలి, శివాసా ఫైన్ జ్యువెలరీ ప్రత్యేక కలెక్షన్ పరిచయం చేశాయి. వైశాలి అగర్వాల్ తాజాగా తన కలెక్షన్‌కు మరో ప్రత్యేక విభాగంగా మిథిలి ను పరిచయం చేసింది. ఇది శకుంతల కథకు ప్రేరణగా రూపొందింది. ఈ కొత్త కలెక్షన్‌లో సంప్రదాయ బనారస్, అజ్రఖ్ శిల్ప కళతో కూడిన క్లాసిక్ డిజైన్లు కలవు. భారతీయ కళను ఆధునిక డిజైన్‌తో మేళవిస్తూ రూపొందించిన ఈ శ్రేణిలో రాబోయే పండుగ సీజన్ జరుపుకునేందుకు అనువుగా ఉత్సవాలు, ప్రత్యేక సందర్భాల్లో ఆకర్షణీయంగా కనిపించే దుస్తులను అందిస్తుంది. కాశీ బై వైశాలి తాజాగా లేస్, లూమ్ పేరుతో ఒక ప్రత్యేక కలెక్షన్ అందిస్తోంది. ఇది బ్రిడ్జర్టన్ శైలికి ప్రేరణగా రూపొందింది. విక్టోరియన్ శైలిని ప్రతిబింబిస్తూ ఉండే ఈ కలెక్షన్‌లో మన బ్రాండ్లకు ప్రసిద్ధిగాంచిన బ్లౌజులకు అందమైన కార్సెట్లు, టాప్స్, చిలిపిగా ఉండే క్విర్కీ టాప్స్ వంటి అనేక పేస్టెల్ షేడ్స్ అందుబాటులో ఉన్నాయి. ఇవి భారతీయ చేనేత చీరలకు అద్భుతంగా జత చేయవచ్చు. కాశీ బ్రాండ్లో కొత్తగా కుంకుమ (కంజీవరం చీరలు), బుంటి (బనారస్ చీరలు) కూడా ఉన్నాయి. ఇవి సంప్రదాయ ఆకర్షణను కలిగి ఉంటూ.. ఆధునిక ఫ్యాషన్ ప్రేమికుల కోసం నూతన శైలిలో రూపుదిద్దుకున్నాయి. శివాసా ఫైన్ జ్యువెలరీ తన కొత్త కలెక్షన్ ఆవిష్కరించింది. అత్యున్నత నాణ్యత గల రత్నాలతో రూపొందించిన ఎన్నో ఆకర్షణీయమైన ఆభరణాలు ఇందులో ఉన్నాయి. ప్రత్యేకంగా నెక్ పీసులు, నిత్యం ధరించడానికి అనువుగా ఉండే మృదువైన డిజైన్లు కూడా ఉన్నాయి. ఈ రాఖీ పండుగను, శ్రావణ మాసాన్ని సంప్రదాయాన్ని గౌరవిస్తూ ఆధునికతకు సమానంగా ప్రాధాన్యం ఇచ్చే ఈ అద్భుతమైన కలెక్షన్‌లతో జరుపుకోవచ్చు. వైశాలి అగర్వాల్ ప్రయాణం ఒక తల్లి ప్రేమతో మొదలైంది. ఆమె కుమార్తె రెండు సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు.. చిన్నారితో పాటు ఎదిగే ఒక అందమైన కలను సాకారం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. చిన్న పిల్లల దుస్తుల బ్రాండ్‌గా మొదలైన ఈ ప్రయాణం క్రమంగా ఒక సామ్రాజ్యంగా అభివృద్ధి చెందింది. ఆమె కుమార్తె ఎదుగుదలతో పాటు వారి బంధాన్ని ప్రతిబింబిస్తూ వినూత్నంగా విస్తరించింది.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయండి

**పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్**



చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ, సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 23న రంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు మ్యాతరి అశోక్, చైతు, చందు, జస్వంత్, ధనుష్ , అజయ్, సాయినాథ్, టీంకుల్, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండగకి రాఘవేందర్ రెడ్డి ఆహ్వానించిన డివిజన్ అధ్యక్షుడు ఎదుల్ల ప్రతాప్‌రెడ్డి

**కాలనీ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డీ**







మహేశ్వరం, జూలై 18,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్లో నూతనంగా కాలనీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శుభ సందర్భాన కాలనీ ప్రెసిడెంట్ కార్యవర్గ సభ్యులందరూ కలిసి మాజీ మేయర్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ని ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం కాలనీలో జరగబోయే బోనాల పండగకి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎదుల్ల ప్రతాప్ రెడ్డీ, కాలనీ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డీ, కార్యదర్శి శంకర్ నాయక్, యూత్ అధ్యక్షుడు వినోద్ నాయక్, వీపీపీ రెడ్డీ. కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలను పరిశీలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జూలై 18,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్లాస్ రూముల కొరత ఉండటంతో గత వారం రోజుల క్రితం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాజీ మంత్రి మహేశ్వరం నియోజక వర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కళాశాలలో ఉన్నటువంటి ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లగా ఈరోజు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి రెండు గదులను పరిశీలించి వాటిని డిగ్రీ కళాశాల వారికి కేటాయించవలసిందిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గారిని ఆదేశించగా వారు సానుకూలంగా స్పందించి డిగ్రీ కళాశాలకు ఉపయోగించుకోవడానికి అంగీకరించారు. జూనియర్, డిగ్రీ కళాశాలలో పరిశీలించడానికి వెళ్ళినా సబితా ఇంద్రారెడ్డి గ అక్కడ క్లాస్ లో విద్యార్థినీ విద్యార్థుల కాసేపు ముచ్చటించారు వారితో మాట్లాడుతున్న క్రమంలో వారిలో కొందరు ఆర్టీసీ బస్సుల వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు చెప్తూ కాలేజీ దగ్గర బస్సులు ఆపకుండా మహేశ్వరం చౌరస్తా పై ఆపడం వల్ల అక్కడినుండి కాలేజీ వరకు నడుచుకుంటూ రావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచగా,డిపో మేనేజర్ తో మాట్లాడి ఇక్కడ రిక్వెస్ట్ బస్ స్టాఫ్ ను ఏర్పాటు చేస్తానని విద్యార్థిని విద్యార్థులకు చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి రాజేష్ , లచ్యా నాయక్, కాడమోని ప్రభాకర్, మోతిలాల్, వెంకట్ రాజిరెడ్డి, విద్యాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## భార్యభర్తల మధ్య గొడవ.. భర్త అదృశ్యం



చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి): భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా భర్త అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలప్రకారం చేవెళ్ల పట్టణంలోని రంగారెడ్డి కాలనిలో నివాసం ఉంటున్న బేగరి నర్సింలు భార్య శాంతమ్మకు కుటుంబంలో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరగ్గా, గురువారం ఉదయం 6 గంటలకు నర్సింలు ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు. ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుంది. అతని గురించి చుట్టుపక్కల వెతికిన ఆచూకీ దొరకలేదు. అయితే భార్య శాంతమ్మ చేవెళ్ల గ్రామానికి చెందిన దోర ప్రదీప్ ల పైన అనుమానం వ్యక్తం చేస్తు నర్సింలు అక్క దామరగిద్ద గ్రామానికి చెందిన ఏర్పుల అనంత భర్త స్వామి, పోలీస్ లకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు చేవెళ్ల పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వనమహోత్సవం**





**మహేశ్వరం, జులై 18,(ప్రజా జ్యోతి)** చెట్లను పెంచి వనమహోత్సవాన్ని దిగ్విజయం చేస్తే అవి మనల్ని రక్షిస్తాయని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమన్ని సబితా ఇంద్రారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్రతి పౌరుడు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కల్పించాలని సూచించారు. తదనంతరం ఎమ్మెల్యే తరగతి గదులను పరిశీలించి విద్యార్థులందరూ ఉన్నతంగా చదువుకుని తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా, గురువులు మెచ్చేలా చదివి మంచి పౌరులుగా ఎదగాలని, జ్ఞానమంతమైన సమాజాన్ని నిర్మించే దిశగా విద్య కొనసాగించాలని విద్యార్థులను ఉద్దేశించి సందేశమిచ్చారు. డిగ్రీ కళాశాలకు అదనపు తరగతు గదుల సౌకర్యాన్ని జూనియర్ కళాశాలలో కల్పించినందుకు ఎమ్మెల్యే కి ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ వన మహోత్స కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందన, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫరూఖీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జహెదా బేగం, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీహరి రెడ్డి , శ్రీదేవి, డా. గోపాల్, ఫర్హత్ నజ్నీన్, చెన్నోజీ, నరేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, కుమార్, రవళిక , సన్నీ, సుమతి, సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిలకలగూడ బోనాలు ఉత్సవాలకు ఎమ్మెల్యే కు ఆహ్వానం



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 18 (ప్రజా జ్యోతి)** చారిత్రాత్మక చిలకలగూడ కట్టమైసమ్మ దేవాలయంలో అత్యంత వైభవపేతంగా జరగనున్న బోనాలు వేడుకలు సంప్రదాయబద్దంగా,ఏ ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. చిలకలగూడ కట్టమైసమ్మ దేవాలయం ఉత్సవ కమిటి ఛైర్మన్ గుంటి కృష్ణ,ఆలయం కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్ ల నేతృత్వంలోని బృందం మోండా మార్కెట్ టకార బస్తీలోని ఆయన నివాసంలో ఆహ్వాన పత్రికను అందిజేసింది. ప్రతి సంవత్సరం లాగానే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆలయ కమిటీల సభ్యులకు సూచించారు. జాతర సందర్భంగా భక్తులు సమయమనం పాటించి జాతర విజయవంతానికి సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు.

## యెన్కెపల్లి రైతులకు అన్యాయం చేయాలని చూస్తే

# ఊరుకునేది లేదు

**2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయం చేయాలి**

**సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య**

**సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**



**మొయినాబాద్ జూలై 18( ప్రజా జ్యోతి )** యెన్కెపల్లి రైతుల 14వ రోజు రిలే దీక్షలకు మద్దతు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ... మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి వార్డులో సర్వేనెంబర్ 180 లో 99.14 ఎకరాల భూమిని ప్రభుత్వం ప్రైవేట్ గోశాలకు కేటాయించడాని తీవ్రంగా వ్యతిరేకించారు ,తరతరాలుగా ఆ భూమిని నమ్ముకుని జీవనాధారం పొందుతున్న పేదలు, బడుగు బలహీన వర్గాల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం రాబందుల లాక్కొని బడా కార్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తుందని అదే బలిసిన వారి జోలికి వెళ్లడం లేదని అన్నారు రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పోరంపోగు, చెరువు శిఖం ఇలా అనేక ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కబ్జాలు చేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. అలాంటి రియల్ ఎస్టేట్ బ్రోకర్ల దగ్గరికి రెవెన్యూ యంత్రాంగం పోకుండా పేదలు,దళితులు సాగు చేసుకుంటున్న భూమిని లాక్కోవాలని చూస్తే సిపిఎం ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని పేదలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ పటేల్ పట్వారిలకు, దేశ్ముకులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వల్ల పేదలకు, దళితులకు రెండు ఎకరాలు, మూడెకరాల భూమి భూమి వచ్చిందని ఫలితంగా పేదలు ఆ భూములపై జీవనాధారం కొనసాగిస్తుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములు లాక్కొని ప్రైవేట్ గోశాలలకు అప్పజెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు గోవులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఆ గోవులను యెన్కెపల్లి పేద రైతులకు దానం చేస్తే వారే వాటి పోషణ చూసుకుంటారని అన్నారు. గోశాల పేరుతో పేదల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని రెవెన్యూ యంత్రాంగాన్ని హెచ్చరించారు



ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, జగదీష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ సిఐటియు మొయినాబాద్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మొయినాబాద్ సిఐటియు మండల నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్,బేగరి అరుణ్ కుమార్ ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు చరణ్ గౌడ్ రేష్వంత్ తదితరులు పాల్గొన్నారు,

## దివ్యాంగులకు కేటాయించిన ప్రభుత్వ స్థలం కబ్జాయత్నం

**బిఆర్ఎస్ నాయకుల కబ్జాయత్నం..**

**కేసు నమోదు చేసిన పోలీసులు.**




**తిరుమలగిరి జులై 18 (ప్రజాజ్యోతి)** న్యూ బోయినపల్లి ఏరియాలోని సంజీవయ్య నగర్ కాలనీలో ప్రభుత్వం ఎడి దివ్యాంగుల శాఖకు కేటాయించిన పురాతన పాఠశాల భవన ఖాలి స్థలాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుడి ఆద్వర్యంలో కబ్జా చేయడానికి ప్రయత్నించారు. ప్రభుత్వ పాఠశాల భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన ఆ ఇద్దరు వ్యక్తులపై రెవిన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసారు. పోలీసుల వివరాల ప్రకారం చిన్న తోకట్ట గ్రామంలోని సర్వేనంబర్ 261లో న్యూబోయినపల్లిలోని సంజీవయ్య కాలనీలోని పురాతన ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన స్థలంలో బోయినపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్,తిరుపతి అనే మరో వ్యక్తి సహాయంతో జెసిబి(టిఎస్ 08 ఈయు 7410)తో ప్రభుత్వ పాఠశాల స్థలాన్నిచదును చేసి ఆ స్థలంలో భవన నిర్మాణానికి ప్రణాళికలు రూపొంది స్తున్నారు. గురువారం ఈ ప్రాంతంలో విజయ్ కుమార్ తన అనుచరులతో కలిసి ప్రభుత్వ పాఠశాల స్థలంలో జెసిబి సహాయంతో చదును చేస్తు పాఠశాలలో ఉన్న గదిలోని సామాన్లను బయట పడేశాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే తిరుమలగిరి తహసీల్దార్ బిక్షపతికి సమాచారం అందిం చారు.

వెంటనే స్పందించిన ఆయన గిర్దావర్,రెవిన్యూ సిబ్బందిని అక్కడకు పంపించి జెసిబి ని,విజయ్ కుమార్,తిరుపతి లను తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి భూమి విషయమై కూలంకూషంగా విచారించారు. విచారణ అనంతరం సదరు వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిని కబ్జా చేస్తున్నట్లు గుర్తించి తహసీల్దార్ బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ప్రభుత్వ భూములను ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేస్తుంటే గమనించి ఫిర్యాదులు చేయాల్సిన నాయకులే గుట్టుచప్పుడు కాకుండా కబ్జాలకు పాల్పడితే ఇక భూ కబ్జాదారులను ఎవరు ఆపగలుగుతారని స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# నాయి బ్రహ్మానులదే కీలక పాత్ర



## నాయి బ్రాహ్మణుల వృత్తిని దెబ్బతీసే ఆర్టికల్ 19 ఎత్తివేయాలి

### తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జేపీసీ రాష్ట్ర కమిటీ

మహేశ్వరం, జులై 18, (ప్రజా జ్యోతి)మనవడు పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు నాయి బ్రహ్మనులది కీలక పాత్ర పోషిస్తారని తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జేపీసీ రాష్ట్ర కమిటీ వారు అన్నారు.నాయి బ్రాహ్మణుల వృత్తిని

**దెబ్బతీసే ఆర్టికల్ 19ఎత్తివేయాలి**

తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జేపీసీ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కోర్టు తీర్పుకు శిరోదాయకం కానీ చేతి వృత్తిపై సరే హైకోర్టు తీర్పుని నాయి బ్రాహ్మణులమైన మేము గౌరవిస్తామని ఏ కులవృత్తి ఎవరైనా చేసుకోవచ్చు అని 17 జూలై 2025 నుండి 1) వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నాయి బ్రాహ్మణులమైన మేము చేయు పనులను నిలిపి వేస్తున్నామని ఎవరి ఇంటికి వెళ్లి మేము పురుడు చేయము, ఎవరి ఇంటికి వెళ్లిపుట్టు వెంట్రుకలు తీయ్యమని జిల్లాలో ఏ స్మశాన వాటికకు వెళ్లి గుండు చేయము అని (మైల ప్రోలు వ్రాయము.నిలిపివేయబడుతున్నయని వారం లోపు మాకు న్యాయం జరగకపోతే వచ్చే వారం నుండి మిగతా జిల్లాలలో కూడా నిలిపివేయబడతాయని ఎండోమెంట్ అయిన దేవాలయాలలో తలనీలాలు తీసే కళ్యాణ కట్ట లో పనిచేసే మా నాయి

5) జిల్లాలో ఎవరి ఇంట్ల పుష్పవతి అయినను గోర్లు బ్రాహ్మణులను పర్మినెంట్ చేస్తారని ఎన్నో గీకము పురుడు చెయ్యము

6) సన్నాయి నాదస్వరము వాయించము ముందుగా ఈ వారం అంటే 17/07/2025 రేపటినుండి వచ్చే గురువారం వరకు వికారాబాద్ జిల్లాలో పైన పేర్కొన్న ఈ కార్య కమలకు మేము రాము. వారంలోగా జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు కావచ్చు ప్రజా పాలకులు కావచ్చు. న్యాయ చట్టవ్యవస్థ కావచ్చు వారం రోజులలో మాకు న్యాయం కావాలి లేదంటే. ఇది ఇలాగే కొనసాగిస్తూ వచ్చే వారం నుండి మరో జిల్లాలో కూడా ఇలాంటి కార్యక్రమాలు అన్ని కూడా నిలిపివేయబడతాయి. ఏ పని అయినా ఎవరైనా చేయవచ్చు కదా ఈ పనులు కూడా వేరే మతం వారితో చేయించండి.. లేదు మీరే చేయాలి అంటూ మాపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయొద్దు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ మొదటి వారం రోజులపాటు ఈ కార్యక్రమాలన్నీ ప్రభుత్వాలు చెప్పి మోసం చేస్తూనే ఉన్నాయి. ఇప్పటివరకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు. ఈ వారం లోపు మాకు న్యాయం జరగకపోతే వచ్చే వారం నుండి కల్యాణ కట్టలో తలా నీలాలు తీసే కార్యక్రమాన్ని కూడా మేము మీకు వేయదలుచుకున్నాము. ఏ పని ఎవరైనా చేయవచ్చు కదా తలనీలాలను కూడా హిందూ దేవాలయాలలో అన్య మతస్థులను ఏర్పాటు చేసి తలనీలలూ తీయడానికి ఏర్పాటు చేస్తారా వేరే మతం వాళ్లు మాలగా నుదుటిపై బొట్టు పెట్టుకుని తలనీలాలు సమర్పించే వారికి బొట్టు పెట్టి తలనీలలో తీస్తారా ఇదంతా ప్రభుత్వం సమాలోచన చేయాలి చట్టాలను సవరించాలి. నాయి బ్రాహ్మణ వృత్తిపై పేటెంట్ కల్పించాలి.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



తిరుమలగిరి జూలై 18(ప్రజా జ్యోతి) బోయినపల్లి డివిజన్ పరిధి లోని 11కెవి ఫీడర్లలో చెట్లకొమ్మల కత్తిరింపు,ఫీడర్ల నిర్వహణ పని,11కెవి ఫీడర్లు,డిటిఆర్ లు,ఎబి స్విచ్ అండ్ లైన్,ఎబి స్విచ్ మరమ్మతులు,మిడిల్ ఫేజ్ రైజర్ ఎరెక్షన్,ఎల్ సి లకై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం నిర్దేశించిన సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బోయినపల్లి ఎడిఈ జి శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం10గంటల నుండి మధ్యాహ్నం1వరకు ప్లాసీ లైన్స్,పెన్షన్ లైన్ ల పరిధిలో ప్లాసి లైన్ మెయిన్ రోడ్,ఆర్ ఆర్ నగర్ రోడ్1,10,చెక్ పోస్ట్,ప్రస్తుత కార్యాలయం,హెూండా షోరూమ్,శ్రీ సాయి కాలనీ,శారద ఆగ్రో,అరోమోర్ భవన్,ఎంబిఎన్ ఎస్టేట్,నందమూరి నగర్,మెట్రో స్టేషన్,సాయిబాబా ఆలయం,ఎంఎంఆర్ గార్డెన్,పెన్షన్ లైన్,ఆర్యసమాజ్,కంసారి బజార్,మెస్పిటీ,పెద్ద తోకటా, సంతోషిమాత పైప్లైన్ రోడ్ రాములు పిటి, మొక్కపాటి టవర్స్ బొందల గడ్డ పిటి అన్నపూర్ణ ఫుడ్స్ భగత్ సింగ్ పార్క్, ఫతేనగర్ ఫోర్త్ బ్లాక్ స్వరూప్ అపార్ట్మెంట్స్ బ్లాక్ టు, ఫతేనగర్ ఫోర్త్ బ్లాక్ డి టి ఆర్ 2,జాన్సన్ ఒకటవ రెండు బ్లాక్లు,మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5:30 వరకు గౌతమ్ నగర్,గౌతమ్ నగర్,ఓల్డ్ ఎయిర్ పోర్ట్ గౌతన్ నగర్, ఎన్ ఎస్ కె స్కూల్,శ్రీ సాయినాథ్ నగర్,మహతానగర్,పైప్ లైన్ రోడ్,రైల్వే ట్రాక్ దగ్గర,కూరగాయల మార్కెట్,టెలిఫోన్ ఎక్స్ఛేంజ్,రోడ్ నెం3 శోబనకాలనీ,రోడ్ నెం 4 శోబనకాలనీ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వ్యాపారస్తులు,అనివర్గాల ప్రజలు సహకరించాలని డిఈ కోరారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండల పరిధిలోని ఎర్రోనికొట్టాల గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపు చేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంపై పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వానలు బాగా పడాలని పోచమ్మ తల్లిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివేకానందనగర్ నారాయణ పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ అవగాహన సమావేశం

## "దేశానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుంచే అమలు చేసుకోవాలి.

### ఏజిఎం వేణుగోపాల్, ఏ ఎస్ ఐ నన్నేమియా





కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) : శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో మాధవరం కాలనీలో ఉన్న నారాయణ పాఠశాల ఈవిఎన్ బ్రాంచ్ లో విద్యార్థుల క్యాబినెట్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నాయకులను ఎన్నిక చేసుకొని, నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం వేణుగోపాల్, ఏ ఎస్ ఐ నన్నేమియా, హెడ్ కానిస్టేబుల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ,"విద్యార్థులంతా మంచి ప్రవర్తనతో కొత్త ఆలోచనలతో ప్రతి రంగంలో ఎదగాలని, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు కూడా సంతరించుకోవాలని అన్నారు. భవిష్యత్తులో నాయకులుగా ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఏ ఎస్ ఐ ఎండి నన్నేమియా మాట్లాడుతూ"దేశానికి అవసరమైన నాయకత్వ గుణాలు విద్యార్థి దశ నుంచే అభివృద్ధి చెందాలి. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, బాధ్యతతో ముందుకు సాగాలి" అని సందేశం ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్ కూడా విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్వేతా మెడమ్ మాట్లాడుతూ"ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు పెంపొందుతాయి. సమాజంలో వారి పాత్ర గురించి అవగాహన కలుగుతుంది" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ సార్, వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఏ.ఓ. రోహిత్ కుమార్, ఉపాధ్యాయులు, ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

# చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, జులై 18,(ప్రజా జ్యోతి) మహేశ్వరం మండలం ఈనెల 9వ తేదీన జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన దిల్వార్ గూడ మాజీ సర్పంచ్ కీ'శే' పరిగి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి కుమారుడు వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మీ కుటుంబానికి మేము మా పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డి వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు హన్మగళ్ళ చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు పాండు, మంత్రి రాజేష్, కాడమోని ప్రభాకర్, నరసింహ గౌడ్, విద్యాకర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం




అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 18 (ప్రజా జ్యోతి) శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ నందు సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో "సైబర్ క్రైమ్" పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిరా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ బి .సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం ఏ విధంగా వివిధ రకాల యాప్ లు,లింక్ లతో సైబర్ మోసాలు, డిజిటల్ మోసాలు జరుగుతున్నాయో వివరించి వాటి బారిన పడకుండా ఉండాలని, వాటి బారిన పడినటువంటి వాళ్ళు 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వడం ద్వారా రక్షణ పొందవచ్చునని తెలియజేశారు,ఇటీవల కాలంలో జరిగినటువంటి కొన్ని సైబర్ మోసాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి.నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఇ .యాదగిరి రెడ్డి, డా. ఎస్ శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ ఏ.యాదయ్య అధ్యాపకులు డా.సుబ్రమణ్యం, డా. అవేస్ మొహిద్దిన్, డా. పి. రమాదేవి, డా.డి.శ్రీపతి నాయుడు, డా.వి. నాగరాజు, డి.రమాదేవి, మల్లేష్,నరసింహ, డా.ఎన్.వెంకటేశ్వర్లు,బాల, షేక్ మహబూబ్,ఫిజికల్ డైరెక్టర్ డా.అనిత, మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ 65 రహదారిని పరిశీలించిన పి ఎస్ సి చైర్మన్ గాంధీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి, జూలై 18(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 కె ఎం పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ 2 లెన్ సర్విస్ రహదారి విస్తరణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జాతీయ రహదారి (ఎన్ హెచ్65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7కెఎం పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్విస్ రహదారి విస్తరణ పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని , పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే ప్రజలకు అందుబాటులో కితీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియ చేసారు,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు.చుట్టుపక్కల కాలనీ వాసులకు ,ప్రజలకు సాంత్వన చేకూరేల పనులు చేపడుతామని,ఎన్నో ఏండ్ల సమస్య త్వరలోనే తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని, రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి,సమయం,వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని పిఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ప్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు,ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ప్రాజెక్ట్స్ అధికారులు డిఈ హరీష్ బాబు ఏఇ శివ కృష్ణ యాదవ్, ఏఇ సౌమ్య, టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి టీపీఎస్ రోహన్ నాయకులు సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా మైసమ్మ దేవాలయ ఏర్పాట్లను పరిశీలించిన టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



మహేశ్వరం, జులై 18, (ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అనంతరం వచ్చే ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున.పట్టు వస్త్రాలు సమర్పించడానికి మంత్రి సీతక్క విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను మహేశ్వరం నియోజకవర్గం



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పరిశీలించారు.చైతన్యపూరి పోలీస్ స్టేషన్ సీఐ ఎస్ఐ ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. బోనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై ఆ దేవతల దీవెనలు మెండుగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,

రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, గడ్డి కిల్ల మైసమ్మ, దేవాలయం చైర్మన్ సురేంద్ర కుమార్ (సురేష్) అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్, రావు,ధనరాజ్ గౌడ్,పెద్దవూర, జంగారెడ్డి సైదులు,శ్రీశైలం సందీప్,నబి, సంతోష్ ,విప్లవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేరుస్తున్న ఘనత
# కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ**

**ఎమ్మెల్యే రంగారెడ్డితో నియోజకవర్గం మరింత అభివృద్ధి**

**సంక్షేమ పథకాలతో ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్**

**కాంగ్రెస్ ఆశావాహులంతా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**అభ్యర్థుల్ని గెలిపించుకొని సత్తా నిలబెట్టుకోవాలి**



**యాచారం, జులై 18 (ప్రజాజ్యోతి):** మునుపెన్నడూ లేని విధంగా ఇందిరమ్మ రాజ్యంలో ఎమ్మెల్యే రంగారెడ్డితో నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో మరింత శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహా అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. హామీల అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధరణ పొందుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రూ. 500లకే వంట గ్యాస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ , రాజీవ్ ఆరోగ్యశ్రీ తో పేదలకు 10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతులకు 9 వేల కోట్లతో భరోసా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి చట్టం, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సంక్షేమ పథకాలన్నీటిని గడపగడపకు తీసుకెళ్లి వాటి ఆవశ్యకతను వివరిస్తూనే గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ కు చెందిన ఆశావాహులంతా స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడైనా కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులందరినీ గెలిపించుకునేలా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ సత్తాను నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, నాయకులూ రమావత్ శ్రీనివాస్ నాయక్ , గడల మల్లేష్ , లిక్కి పాండు రంగారెడ్డి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ అమ్మవారికి ఘనంగా బోనం సమర్పించి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుటుంబం





**మహేశ్వరం, జులై 18,(ప్రజా జ్యోతి)** ఆషాడ మాసం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు నిర్వహించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తనయుడు కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా కట్ట మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు.క్యాంపు కార్యాలయం నుంచి జిల్లెలగూడ కట్ట మైసమ్మ ఆలయం వరకు అశేష భక్తజన సందోహం మధ్య ఊరేగింపు జరిగింది. పోతరాజుల వీరంగం, శివసత్తుల ఆట పాటలు, భజా భజంత్రీలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నియోజకవర్గం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఆర్కే పురం అధ్యక్షులు నాగేష్, సరూర్నగర్ లోకసాని కొండల్ రెడ్డి, అంకిరెడ్డి జల్పల్లి మున్సిపాలిటీ సూ రెడ్డి కృష్ణారెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య మహేశ్వరం మండల అధ్యక్షులు రాజు నాయక్,కందుకూరు మండల అధ్యక్షులు మన్నె జయేందర్ ముదిరాజ్ , లక్ష్మీ నరసింహారెడ్డి, అరవింద్ శర్మ, సామ మహేందర్ రెడ్డి, అంజయ్య గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ వార్డ్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు సబితా ఇంద్రా రెడ్డి అభిమానులు మహిళా నాయకురాలు భారీగా పాల్గొన్నారు.

# బస్తీ వాసులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 18 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి బస్తీలు కాలనీలలోకి వర్షపు నీరు చేరి ఇళ్ళలోకి రావడంతో ఆయా బస్తీలు ,కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు.విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే శ్రీగణేష్ కారానా లోని నారాయణ స్వామి టెంపుల్ ఏరియాలో పర్యటించి అక్కడి ప్రజలను పరామర్శించారు.ఇళ్ళలోకి నీరు చేరడంతో ఇళ్ళలోని వస్తువులు నీట మునిగాయని కాలనీవాసులు విలిపిస్తు తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి తక్షణమే అక్కడికి పిలిచి ఇళ్ళలోకి వచ్చిన నీటిని బయటకు పంపించాలని,అదేవిధంగా వారికి అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని,ఎలాంటి అవసరం వచ్చినా తనకు సమాచారం ఇస్తే వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు తెలిపారు.ఎలక్ట్రిసిటీ,శానిటేషన్ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని అధికారులకు సూచించారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యేకు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# వసతి గృహాల్లోకి వర్షం నీరు



**చేవెళ్ల జులై 19(ప్రజా జ్యోతి):** చేవెళ్లలోని ఎస్సీ బాలుర వసతి గృహం (హాస్టల్) నీట మునిగింది. శుక్రవారం కురిసిన వర్షానికి నీరు నిండడంతో విద్యార్థులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుగా ఎత్తుగా ఉండడంతో బయటనీరు కూడ హాస్టల్లోకి చేరి మోకాలి లోతుగ నీరు నిండింది. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు, సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# అకస్మాత్తుగా జడ్పీ హైస్కూల్ ను సందర్శించిన సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

**ఉడకని అన్నం ఎలా తింటారు ఉపాధ్యాయులపై సబ్ కలెక్టర్ ఆగ్రహం**



**బషీరాబాద్ జులై 18 ప్రజా జ్యోతి** ఉడకని అన్నం ఎలా తింటారని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ,బషీరాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం రోజు అకస్మాత్తుగా సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తనిఖీ చేశారు. బాలికల హైస్కూల్లో మధ్యాహ్న భోజనం అన్నమును పరిశీలించి ఉడుకని అన్నం విద్యార్థులు ఎలా తింటారు ఇలా ఉంటే ఇదే అన్నము మీరే తినండి అని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఎన్ని రోజుల నుంచి బియ్యాన్ని వండుతున్నారని అడగగా అక్కడ ఉన్న ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీలు పొంతన లేని సమాధానాలు చెప్పారు. స్టాక్ బియ్యాన్ని పరిశీలించారు అన్నం వండించే పత్రాలు కొత్తవి ఉన్నప్పటికీ పాత వాటిలో అన్నం ఎందుకు వండుతున్నారు అని మండిపడ్డారు. కమిటీ అధికారులు ఉన్నారా ఎంఈఓ ఎక్కడ ఉన్నారు అని ఎమ్మార్వోను ప్రశ్నించారు. స్టాక్ రిజిస్టర్ను అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు,ఇప్పటికైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేనియెడల శాఖపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమము తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వరద సహాయక చర్యల్లో పాల్గొన్న నాగసముందర్ యువ నేత సలావ్ ద్దీన్,



ధారూర్ జులై 18(ప్రజా జ్యోతి) శుక్రవారం నాడు కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్ లోని ఫాతెనగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్, పండాల సతీష్ గౌడ్ సూచనల మేరకు తన స్నేహితులతో కలిసి ఫాతెనగర్ లో సహాయక చర్యల్లో ధారూర్ మండలం నాగసముందర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సలావుద్దీన్ తన స్నేహితులతో కలిసి పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి బోనాలు



కొడంగల్ జులై 18 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు, శుక్రవారం గ్రామంలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలి వెళ్లారు, అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు, యువకుల కేరింతలు మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు, గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు, వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం




కొడంగల్ జులై 18 ప్రజా జ్యోతి న్యూస్ :కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామానికి చెందిన బుడగ జంగం శేఖర్ రోడ్డు ప్రమాదంలో 11 రోజుల క్రితం మరణించడంతో కుటుంబ సభ్యులను గ్రామస్తులు గోకుల్ సింగ్, వెంకటప్ప, కిషన్ సింగ్, సంగప్ప, రాములు గౌడ్, కాశయ్య గౌడ్, నారాయణ లు బుడగ జంగం శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, 11,111 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# స్థానిక ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేసేందుకు కృషి

### యువతతో ముఖాముఖి
### ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ జులై 18 ప్రజా జ్యోతి స్థానిక ఎన్నికలో యువతకు పెద్దపీట వేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు గుర్రాల అనంతమ్మ ఫంక్షణాల్లో యువతతో ముఖాముఖి కార్యక్రమం మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ రాజా వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో మండల్ మాజీ యూత్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ జెండా మోయాలంటే తిరగాలంటే భయపడేవారు, మనోహర్ రెడ్డి అన్న గెలుపు కోసం యువత ఎంతో కష్టపడ్డారు వారందరికీ అవకాశం ఇవ్వాలని అన్నారు. మనోహర్ రెడ్డి మన తాండూర్ కి దీటైన ఎమ్మెల్యే గారు వచ్చారని యువతకు మంచి అవకాశం ఇస్తారని అని అన్నారు. రెడ్డి ఘనపూర్, లతా ప్, చోటిమియా,కాశీంపూర్, మధుసూదన్ గౌడ్, మైల్వార్, మంతటి, బాదులాపూర్ తాండ,పలు గ్రామాలు ,తండాల యువకులు వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ జెండా మోసం కష్టపడి పని చేశాం మాకు అవకాశం ఇవ్వడం లేదు ఇప్పుడొచ్చిన వారికి స్టేజి పైన కూర్చో పెడుతున్నారు, వారు వచ్చేటప్పుడు వెంట కూర్చి తీసుకొని రావాలని అన్నారు. గ్రామాలలో మా వెంట ఉన్న యువత మీరు మాకు ఏమి పనులు చేస్తున్నారు అని నిలదీస్తున్నారు కాబట్టి మా యువతకు అవకాశం ఇవ్వండి, స్థానిక ఎలక్షన్లో కూడా యువతకి ముందు అవకాశం ఇవ్వండి అని పలు గ్రామాల యువత ఎమ్మెల్యే తో ముఖాముఖి సమావేశంలో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ ప్రతి యువతకు పెద్దపీట వేసేందుకు కృషి చేస్తానని అన్నారు. వెనుకబడిన బషీరాబాద్ మండలాన్ని దశాదిశ మారుస్తానని పేర్కొన్నారు. బషీరాబాద్ మండలానికి 30 పడకల ఆసుపత్రి, డాక్టర్స్, నర్సును ఏర్పాటు చేసి 24 గంటలు నిరుపేదలకు వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు,లక్ష్మీనారాయణపూర్ టు మైల్వార్ డబుల్ రోడ్డు పనులు ప్రారంభమై, బషీరాబాద్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ప్రారంభించాం, ఫ్యాకల్టీ టీచర్లను ఏర్పాటు చేయడం జరిగింది, ఎవరు చేయని పని తాండూర్ నియోజకవర్గం లో పదివేల యువతతో జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది వాటిలో ఎంపికైన మూడు వేల మంది యువతకు ఉద్యోగం కల్పించడం జరిగింది. స్థానిక ఎలక్షన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. రాష్ట్రంలో గవర్నర్కు కూడా ఫైలు పంపించడం జరిగింది. వెంటనే ఆ బిల్లు ఆమోదించిన వెంటనే స్థానిక ఎలక్షన్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాలానుగుణంగా అందరికీ అవకాశాలు కల్పిస్తాను, ఇప్పుడున్న యువత చాలామంది డ్రగ్స్ గుట్కా మద్యపానం గంజాయి లకు బానిసలుగా మారడం బాధాకరంగా ఉందని అన్నారు. స్థానిక ఎలక్షన్లో యువతకు ముందు అవకాశం ఇస్తామని పేర్కొన్నారు. యువత ముఖాముఖి కార్యక్రమం రెండు మూడు నెలలకు ఒకసారి నిర్వహించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, అనిల్ కుమార్ గౌడ్, సతీష్ కుమార్ సార్, గౌలి శ్రీకాంత్, వివిధ గ్రామాల తండాల యువకులు, తదితరులు పాల్గొన్నారు.












# చదువులకు ఆటంకం కలిగిస్తున్న బర్త్ సర్టిఫికెట్

### ఎన్ని ఆధారాలు ఉన్నా ఆర్డీవో స్థాయి విచారణ!
### తల్లిదండ్రులకు చుక్కలు చూపిస్తున్నారు రెవెన్యూ అధికారులు

తాండూర్ జులై 18 ప్రజా జ్యోతి:- గతంలో ఎన్నడు లేని విధంగా బర్త్ సర్టిఫికెట్ కోసం విద్యా సంస్థలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. దీంతో బర్త్ సర్టిఫికెట్ పొందడం కోసం రెవెన్యూ కార్యాలయం చెట్టు ప్రదక్షిణాలు చేయక తప్పడం లేదు. ఎన్ని విధాల ప్రయత్నించినా చిన్నారుల పుట్టిన తేదీ ధ్రువికరణ పత్రం కోసం అడ్వకేట్ ద్వారా ప్రామిసరీ నోట్ పై నోటరీ,అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి నుండి నో అవైలబుల్ సర్టిఫికెట్ ఇలా అది ఇది అంటూ ఇబ్బంది పెట్టడంతో దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ తెలిసిన వారినల్ల అడుగుతున్నారు. ఎలగైనా బర్త్ సర్టిఫికెట్ పొందాలని చూసినా అది సాధ్యం కావడం లేదు. ఏమిటి ఇంత ఇబ్బంది అంటూ చిన్నారుల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అంటూ విద్యా సంస్థలు చెప్పడంతో కార్యాలయాల చెట్టు తిరుగుతూ కాలయాపన చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తల్లిదండ్రులకు ఏమాత్రం అవగాహన లేకపోవడంతో ఆసుపత్రిలో జననం పొందిన సమయంలో వైద్యులు ఇచ్చిన పత్రాలను జతచేసిన ఏమాత్రం బర్త్ సర్టిఫికెట్ పొందడం సాధ్యపడడం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి వద్దకు వెళ్లిన కావలసిన సమాచారం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నవారు కొందరైతే మరికొందరు ఏమి చేయలేని స్థితిలో కనిపించిన వారిని అడుగుతూ ఇబ్బందులు పడుతున్నారు. బర్త్ సర్టిఫికెట్ కోసం నోటరీ చేయించాలంటూ మీ సేవ కేంద్రాల నిర్వహణ చెప్పడంతో అడ్వకేట్ వద్దకు వెళితే అక్కడ రూ 350 రూపాయల నుండి రూ 500 వరకు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలా అన్ని పూర్తి చేసినప్పటికీ ఏ అధికారిని సంప్రదించిన అటు ఇటు అంటూ తప్పించుకున్న విధానాలు కనిపిస్తున్నాయి. ఉన్నత అధికారులు స్పందించి బర్త్ సర్టిఫికెట్ పొందడం కోసం స్థానిక తహసిల్దార్ స్థాయి అధికారాలే ఇచ్చే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తాం



**గ్రామ స్పెసల్ ఆఫీసర్ రత్న ప్రసాద్.**

**పాడు బడ్డ పాఠశాల భవనాలను కూల్చి వేయాలి,**

**బయోకేం సుద్ధ ప్యాక్టరీకి నోటిసులు పంపండి.**

**గ్రామ సభలో ఎకగ్రీవంగా తీర్మానం.**

**ధారుర్ జూలై 18(ప్రజా జ్యోతి)** గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఐదు లక్షలతో పనులు ప్రారంభించాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్ రత్నప్రసాద్ అన్నారు. శుక్రవారం నాడు మండల పరిదిలోని నాగసముందర్ గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ రత్నప్రసాద్ అద్యక్షతన గ్రామ పంచాయతి కార్యాలయంలో గ్రామ సభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఒక్క భోర్ రిఫిలింగ్ చేయాలనీ వాటర్ లికేజిలు సరి చేయాలని నిల్లు రావడం లేదు గెట్ వాలు ఏర్పాటు చేయాలనీ నలుగు. ఐదు. ఆరో వర్డ్ లలో త్రాగడానికి నిల్లు రావడం లేదని బయోకేం సుద్ధ ప్యాక్టరీ నుండి వేలు పడుతున్న పొగ దుమ్ము వాళ్ళ పంటలు పండడం లేదని గ్రామంలోకి దుర్వాసన వస్తుందని గ్రామ సభ దృష్టికి ప్రజలు తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లా డుతూ.....గ్రామంలో 40 కేయల్ వద్ద ఉన్న బోర్ ను రీ ఫీలింగ్ చేస్తామని 40 కేయల్ వద్ద ఉన్న లికేజిలను వెంటనే సరి చేస్తామని అలాగే గెట్ వాళ్ళు ఏర్పాటు చేస్తామని మూడో అంగాని వడ్డీ సెంటర్ వద్ద సింటెక్స్ వాటర్ ట్యాంక్ 4. 5. 6. వర్డ్ లలో నిల్లు వచ్చే విధంగా చూస్తానని గ్రామానికి 40 కేయల్ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపమని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాడు బడ్డ భవనాల ను తొలగింపు కోసం జిల్లా అధికారులకు నివేదిక పంపుతామని అయన అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్. అశోక్ మాట్లాడుతూ. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో నిర్వహించే ఉపాద్యాయుల తల్లిదండ్రుల మీటింగులకు తప్పకుండ హాజరు కావాలని ప్రవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతి రోజు తప్పకుండ పాఠశాలకు పంపించాలని ప్రవేట్ బడులలో నుండి మన పాఠశాలకు విద్యార్థులు వస్తున్నారని ఈ సంవత్సరం పాఠశాలకు పదవ తరగతిలో మంచి ఫలితలు వచ్చాయని విద్యర్థుల తల్లి దండ్రులు గ్రామ ప్రజలు మాకు సహకరించాలని వారు అన్నారు. ఏఎన్ యం,రాధారాణి మాట్లా డుతూ వర్ష కాలం కాబట్టి ప్రజలు అందరు వేడి చేసి చల్లార్చిన నిల్లు మాత్రమే త్రాగాలని ఇండ్ల వద్ద కొబ్బరి చిప్పలు పాత టైర్లు లేకుండా చూసుకో వాలని డ్రమ్ములోని నిల్లు ప్రతి రోజు వాడాలని వాడకుండా పెట్టుకోకుడదని సూచించారు

ఈ కార్యక్రమంలో మండల మిషన్ భాగీ రథ ఎఈ పర్వీన్ బాసు,పంచాయతి

కార్యదర్శి ప్రశాంత్ కుమార్. అంగన్వాడి టీచర్లు భాగ్య లక్ష్మి,జగదీశ్వరి ఆశ వర్కర్లు లావణ్య,లక్ష్మి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు అసౌకర్యం కలవకుండా ఏర్పాటు చేయాలి

**మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మోహన్ రెడ్డి నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి)** బోనాల పండుగకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఏర్పాటు చేయాలని మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బోనాల పండుగ సమీపిస్తున్న తరుణంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్లోని మోహన్ రెడ్డి నగర్ కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో కలిసి మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీరు సిసి రోడ్డు పనులకు నూతనంగా అంచనాలు వేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ దెబ్బ తినడంతో నూతన పైప్ లైన్ కోసం కూడా చర్యలు చేపట్టాలని అన్నారు. బోనాల పండుగ నేపథ్యంలో దేవాలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లు, ప్యాచ్ వర్క్, మరమ్మత్తు పనులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ,విద్యుత్ దీపాలు, టెంపరరీ లైటింగ్, దేవాలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులకు తలెత్తకుండా పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలోని పల్లె చెరువు ఊర పోచమ్మ కట్ట మైసమ్మ దేవాలయాల్లో ఆదివారం, సోమవారం బోనాలు జరుగుతాయి కాబట్టి జిహెచ్ఎంసి సిబ్బంది టెంపరరీ లైటింగ్ సిస్టం పనులను అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. బోనాల పండుగకు వచ్చే భక్తులకు, మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ఎండబ్ల్యుఎస్ సూపర్వైజర్ లోక్నాథ్, రామ్ కి సిబ్బంది నరసింహ, జిహెచ్ఎంసి సిబ్బంది, నాయకులు సంతోష్ గౌడ్, కురుమూర్తి, రోహిత్, అశోక్, రాహుల్, నాని, బల్లు, శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్, రాజు, నటరాజన్, లక్ష్మణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే కొత్త రేషన్ కార్డులు



**కొడంగల్ జూలై 18 ప్రజా జ్యోతి న్యూస్ :**పేదల కడుపు నింపేందుకే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చెస్తున్నామని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి సుదర్శన్, గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి లు అన్నారు, శు క్రవారం కోడంగల్ పట్టణంలోని కాడ కార్యాలయంలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్నికి కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి,పౌరసరఫరాల జిల్లా అధికారి సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా లతో కలిసి కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన వారు..పేదల కడుపు నింపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారన్నారు, కొత్తగా 462 రేషన్ కార్డులు మంజూరయ్యాయని,కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం అందచేయనున్నట్లు వెల్లడించారు. కొత్త కార్డులు లేకపోవడంతో కొంతమందికి ఉచిత బియ్యం లభించలేదన్నారు,తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బియ్యం తీసుకునే అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ విజయకుమార్. పిఎస్ సి ఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్త, మండల రేషన్ షాపుల డీలర్లు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాలకు చెందిన రేషన్ కార్డు లబ్ధిదారులు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రోత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఆలయ ధర్మకర్తలు



**కొడంగల్ జులై 18 ప్రజా జ్యోతి న్యూస్ :**కొడంగల్ నియోజకవర్గంలో ని శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని వారి స్వగృహంలో నందారం మిడిదొడ్డి శ్రీనివాస్ గుప్తా , నందారం మిడిదొడ్డి మధుసూదన్ గుప్తా , ఆలయ ఈవో రాజేందర్ లు ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి పవిత్రోసాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు